క్లుప్తంగా

జాతరకు ఆహ్వానం



కిషన్ రెడ్డికి ఆహ్వానం అందిస్తున్న నందీశ్వర్ గౌడ్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరులో ఈ నెల 26న నిర్వహించే ఎల్లమ్మ జాతరకు రావాలని కేంద్ర పర్యటన శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత నందీశ్వర్ గౌడ్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రం అందించినట్లు తెలిపారు.

ఐక్యతతో సమస్యల పరిష్కారం



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు టౌన్: ముదిరాజ్‌ల ఐక్యంగా ఉంటే సమస్యలను పరిష్కరించుకోవచ్చని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం కేలండర్‌ను ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, గిరిజన అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పులిమామిడి రాజు, టీఎంఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పాత పంటల జాతర



ఊరేగింపులో మహిళలు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని వివిధ గ్రామాల్లో పాత పంటల జాతర కార్యక్రమం కొనసాగుతోంది. సోమవారం శంశల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో డీడీఎస్ ఆధ్వర్యంలో చిరు ధాన్యాలతో కూడిన ఎడ్ల బండ్లతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కోలాటం ఆడుతూ నిర్వహించిన కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది.

పన్నులు తగ్గించాలని వినతి



అడిషనల్ కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న కౌన్సిలర్లు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. సోమవారం అడిషనల్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం కౌన్సిలర్లు నిహారిక, గోపాలమ్మ, నాయకులు వరప్రసాద్‌రెడ్డి, రాములు మాట్లాడుతూ పన్నులను నాలుగు రెట్లు పెంచటంతో నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పెంచిన పన్నులను తగ్గించాలని కోరారు.

24 నుంచి బీఎస్పీ పాదయాత్ర

నారాయణఖేడ్: రాజ్యాధికారమే లక్ష్యంగా 'పల్లెపల్లెకు బీఎస్పీ.. ప్రగతి భవన్‌కు ఆరెస్పీ'నాదంతో యాత్ర చేపట్టనున్నట్లు బీఎస్పీ ఖేడ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీమన్న, పండరి, అధ్యక్షుడు అలిగే జీవన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఖేడ్ అంబేడ్కర్ భవన్ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 24న మనూరు మండలం పుల్‌కుర్తి మంజీరానది ఒడ్డు నుంచి పాదయాత్ర ప్రారంభమై, నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా సాగుతుందని అన్నారు. అనంతరం ఖేడ్ తహసీల్దార్ కార్యాలయ మైదానంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌తో భారీ బహిరంగసభ ఉంటుందని తెలిపారు. ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. నాయకులు శంకర్, ప్రకాష్, తుకారాం, సాయిలు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

నారాయణఖేడ్: ఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ అహీర్ పరశురాం ఆధ్వర్యంలో జుజాల్‌పూర్‌లో వారం రోజులుగా నిర్వహించిన డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నీ సోమవారం ముగిసింది. ఫైనల్‌లో విజయం సాధించిన ముర్తుంజాపూర్ జట్టుకు మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, కౌన్సిలర్ మాజీద్, తుర్కాపల్లి ఎంపీటీసీ అశోక్‌రెడ్డి, ఖేడ్ మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్ తదితరులు బహుమతులు, షీల్డ్‌లను అందజేశారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 40 మందికి మంజూరైన రూ.16.96లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. పూర్తి పారదర్శకతతో, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్‌పూర్ ఎంపీపీ దేవానందం, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్ గౌడ్, నాయకులు వెంకటేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ చారి, రాజేష్, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవంలో పూజలు

అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్‌లో సోమవారం నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ తల్లి, శ్రీ బీరప్ప కామరతి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి, గొంగడి కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సర్పంచ్ కుర్మ నర్సమ్మ, మాజీ ఎంపీటీసీ పట్నం రాజు, నాయకులు నగేష్, తులసి రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

హత్నూరలో...

హత్నూర(సంగారెడ్డి): అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రి ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ వరమని రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని పన్నాల గ్రామానికి చెందిన అంజద్ ఖాన్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.56వేల చెక్కును సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి, వార్డు సభ్యులు వీరేశం, బ్రహ్మాచారి, నాయకులు ఖాజా, పాషా, కృష్ణాగౌడ్, రాజు, బాలయ్య పాల్గొన్నారు.

ఖేడ్‌లో...

నారాయణఖేడ్: నాగల్‌గిద్దా మండలం కారాముంగి గ్రామానికి చెందిన ఠాకూర్ సంజీవ్‌సింగ్‌కు మంజూరైన రూ.45వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.సంజీవరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కారాముంగి, రాజారాంతండా సర్పంచ్‌లు గుండేరావుపాటిల్, పల్లవి పాల్గొన్నారు.

బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు



విద్యకు తగ్గిన ప్రాధాన్యం



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగానికి ప్రాధాన్యం తగ్గింది. విద్యకు కేవలం రూ.16,092 కోట్లు అంటే 5.54 శాతం మాత్రమే కేటాయించడం సరికాదు. ఉమ్మడి రాష్ట్రంలో 10 శాతం కేటాయించగా, స్వరాష్ట్రంలో కేటాయింపులు తగ్గడం సరికాదు.

– రాంచెందర్, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి

సంక్షేమ బడ్జెట్



ఈ ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారు. పేద వర్గాలకు మేలు చేకూరేలా రూపకల్పన చేశారు. రుణమాఫీతో పాటు, ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలతో పేదల సొంతింటి కల నెరవేరుతుంది. ఈ బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహద పడుతుంది.

–ఎం. భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే, నారాయణఖేడ్

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

మునిపల్లి(అందోల్): ఫుడ్ ప్రాసెసింగ్‌లో భూములు కోల్పోయిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన పరిహారం చెక్కులను సోమవారం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అందజేశారు. మండలంలోని లింగంపల్లి, కంకోల్ గ్రామాలకు చెందిన ఒక్కో లబ్ధిదారుడికి రూ.15 లక్షలను అందించినట్లు తెలిపారు. భూములు కోల్పోయిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ నాగేష్, జెడ్పీటీసీ మీనాక్షి, కంకోల్ సర్పంచ్ విశ్వనాథం, తహసీల్దార్ శివకుమార్ తదితరులున్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర(సంగారెడ్డి): దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని షేర్‌ఖాన్‌పల్లి శివారులో పలుగుమీది నల్ల పోచమ్మ ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆలయాల్లో మౌలిక వసతులను కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీపీ నర్సింలు, ఆలయ కమిటీ నూతన చైర్మన్ సుదర్శన్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, నాగభూషణం గౌడ్, తలారి నర్సింలు, గొల్లపోచయ్య, కోటగళ్ల సునీత, సర్పంచులు లక్ష్మీనారాయణ, సుధాకర్, చైర్మన్ దుర్గారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈఓ, నాయకులు తదితరులు పాల్గొన్నారు. హత్నూర గురుకుల పాఠశాలకు భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేసిందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు. నిధులతో భోజనశాల, వసతి గృహాలను నిర్మిస్తామని అన్నారు.

కనుల పండువగా శివమహాపడిపూజ



శివమహాపడిపూజ చేస్తున్న స్వాములు



జోగిపేట: ఊరేగింపు చేస్తున్న భక్తులు

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని సంగమేశ్వర ఆలయం సోమవారం భక్తుల శివనామస్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా నిర్వహించిన శివ మహాపడిపూజలో భాగంగా శివగురుస్వామి పిల్లోడి రాచన్న స్వామి ఆధ్వర్యంలో 12 లింగాల అభిషేకం, బిల్వార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాములు ఉమాపతి, గణేష్, పూజారులు మోహన్‌రావు, నారాయణ రావు, ఆలయ కమిటీ సభ్యులు మారెపల్లి శివకుమార్, ముంగి మల్లేశం, పూర్ణచందర్, బిట్లరాజు, సుదాకర్ పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలం వీరన్నగూడ శివాలయంలో సోమవారం ద్వాదశ జ్యోతిర్లింగ దివ్య మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 108 కలశాలతో అనిల్‌గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, నాయకులు, ప్రజాప్రతినిధులు, హాజరయ్యారు.

శివుడి విగ్రహంతో ఊరేగింపు

జోగిపేట(అందోల్): మండల కేంద్రంలో సోమవారం శివుడి విగ్రహంతో నిర్వహించిన ఊరేగింపు కనులపండువగా సాగింది. శివమాలలు ధరించిన స్వాములు రాజరాజేశ్వరీ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపును నిర్వహించారు.

ఆర్థిక మంత్రికి శుభాకాంక్షలు



మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నీలం మధు

పటాన్‌చెరు టౌన్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి హరీశ్‌రావు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌తో కలసి మంత్రి హరీశ్ రావుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షల సాయం, దళిత బంధు, రైతులకు రుణమాఫీ, వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో పెద్దపీట వేశారని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు, టీఎంఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి జగన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదవాలి



విద్యార్థులతో ఉపాధ్యాయులు

నారాయణఖేడ్: విద్యార్థులు లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సత్యసాయి సేవాసమితి జిల్లా కన్వీనర్ శంకరప్ప, ఖేడ్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం మాధవి అన్నారు. పాఠశాల ఆవరణలో సోమవారం సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన వారికి ధ్రువపత్రాలు, బహుమతులను అందించారు. విద్యార్థులకు సమాజంపై అవగాహన కల్పించేందుకు, వివిధ అంశాల పట్ల చైతన్య వంతులను చేసేందుకు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.

తెగులు నివారణతో దిగుబడి

వట్‌పల్లి(అందోల్): జొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడి వస్తుందని ఏఈఓలు భాగేష్, సవిత అన్నారు. సోమవారం మండలంలోని మర్వెల్లి, షాద్‌నగర్ గ్రామాల్లో సాగవుతున్న జొన్న పంటను పరిశీలించి కత్తెర పురుగు ఆశించినట్లు గుర్తించారు. కత్తెర పురుగు నివారణకు ఎకరాకు ఇమా మెక్టిన్ బెంజాయెట్ 80 గ్రాముల మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

నీటి వసతి కల్పిస్తాం



నల్లాలను పరిశీలిస్తున్న ఎంఈఓ

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మంచినీటి సమస్య లేకుండా చూస్తానని ఎంఈఓ రాథోడ్ అన్నారు. సోమవారం గురుకులాన్ని సందర్శించి వసతులను పరిశీలించారు. గురుకులంలో నాలుగు రోజులుగా తాగు నీరు రాక, బోరు నీటితో ఇబ్బందులు పడుతున్నట్లు ఉపాధ్యాయులు ఎంఈఓకు తెలిపారు. స్పందించిన ఆయన జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాలయ్య, కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్‌తో మాట్లాడి ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించారు. త్వరలోనే నీటి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని, సమస్య ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు



నాగల్‌గిద్దలో యాత్ర చేస్తున్న నగేశ్ శెట్కార్

మనూరు(నారాయణఖేడ్): కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ముగ్దుంపూర్, తుమ్నూర్ గ్రామాల్లో ఆయన పర్యటించి హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమ కరపత్రాలను పంపిణీ చేశారు. బోజిరెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పల్లవి, సర్పంచ్‌లు విఠల్‌రావు పాటిల్, గుండేరావు, బ్రహ్మానందారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మనోహర్‌పాటిల్, సంగారెడ్డి, వెంకట్‌నాయక్, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, అర్జున్, స్వామిదాస్, తదితరులు పాల్గొన్నారు. నాగల్‌గిద్ద మండలంలో ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు నగేశ్ శెట్కార్, టీపీసీసీ సభ్యుడు శంకరయ్య ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయకులు మానిక్‌రావు పాటిల్, శంకరంపేట్, సిర్గాపూర్, మండల అధ్యక్షుడు మధు, మనీశ్‌పాటిల్, మైనార్టీ నాయకులు తాహెర్‌అలీ, మాజీ ఎంపీటీసీ విజయ్‌కుమార్‌పాటిల్ పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

జహీరాబాద్: కాంగ్రెస్ మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన హాథ్ సే హాథ్ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ ఎస్.గిరిధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు. పట్టణంలోని సుభాష్‌గంజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు పతాకాన్ని ఎగురవేశారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డివిజన్‌లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని బండ్లగూడ కాలనీలోని పర్యటించి, సమస్యలపై ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ, రోడ్డు సమస్యలను ఆయన దృష్టికి తీసువచ్చారు. స్పందించిన ఆయన డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ సిబ్బందికి ఆదేశించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బండ్లగూడ అధ్యక్షుడు గోపాల్, గొల్ల కృష్ణ యాదవ్, భరత్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

శిబిరాలను వినియోగించుకోవాలి



సదాశివపేట: శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్

ఝరాసంగం(జహీరాబాద్): గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ లక్ష్మిబాయి అన్నారు. సోమవారం మండలంలోని కుప్పానగర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కంటి సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వైద్యురాలు మధులత, వార్డు సభ్యులు చంద్రశేఖర్, మాణెప్ప, నర్సమ్మ, కేశన్న, నిర్మలమ్మ, ఏఎన్ఎం హాజీబేగం, నాయకులు రాజ్‌కుమార్, బాల్‌రాజ్, సతీష్‌స్వామి, కృష్ణ, దౌలన్న, తదితరులు పాల్గొన్నారు.

నేత్ర సమస్యలకు పరిష్కారం

సదాశివపేట(సంగారెడ్డి): ఆర్థిక సమస్యల కారణంగా నేత్ర పరీక్షలు చేయించుకోలేని వారు కంటి వెలుగు శిబిరాల్లో పరీక్షించుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతుల దహనం

కొండాపూర్(సంగారెడ్డి): రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యా రంగాన్ని విస్మరించిందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్ పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. రెండేళ్లుగా రూ.3,500కోట్లు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, మన ఊరు మన బడికి నిధుల ఊసే లేదని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో 17శాతం విద్యకు కేటాయించగా, తెలంగాణ ప్రభుత్వం 6.57% కేటాయించడం సిగ్గు చేటన్నారు. విద్యకు 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హర్షద్, డివిజన్ నాయకులు రామకృష్ణ, వాసు, సంతోష్, పవన్, ప్రకాష్, రవితేజ, నిఖిల్, సాయి, విల్సన్, శ్రీనివాస్, నవీన్, రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం**

నారాయణఖేడ్: మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం రూ.3వేలకు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఖేడ్ మండలం తుర్కాపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్వర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆత్మకమిటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ విఠల్‌గౌడ్, హెచ్ఎం విఠల్, ఉపాధ్యాయులు బన్సీలాల్, వార్డు సభ్యులు జ్ఞానేశ్వర్, ప్రకాష్, హన్మాగౌడ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి జెడ్పీటీసీ లక్ష్మీబాయి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు అంజాగౌడ్, పాలాభిషేకం నిర్వహించారు.

◆ **తడి, పొడి చెత్తపై అవగాహన**

నారాయణఖేడ్: తడి, పొడి చెత్తను వేర్వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని శానిటరీ అధికారి శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. సోమవారం పట్టణంలో పలు కాలనీల్లో తడి, పొడి చెత్తపై స్థానికులకు అవగాహన కల్పించారు.

◆ **బీజేపీ మండల సమావేశం**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని ముబారక్ పూర్(బి)గ్రామంలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు అంబదాస్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

◆ **రామలింగేశ్వర ఆలయంలో పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): నందికందిలోని రామలింగేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శివుడిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

◆ **మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు**

రాయికోడ్(అందోల్): మండలంలోని కుసునూర్ గ్రామంలోని పార్వతి పరమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 11 నుంచి 19వరకు ఉత్సవాలు కొనసాగుతాయని, వేడుకల్లో భాగంగా సప్తాహ భజన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. బీచ్‌కుంద సద్గురు సోమలింగ శివాచార్య స్వామిజీ ఆధ్వర్యంలో 12న రుద్రాభిషేకం, హోమం, మహాపడిపూజ ఉంటుందన్నారు. 8న శివ పార్వతుల కల్యాణం, 19న ఉత్సవ విగ్రహాల శోభా యాత్ర ఉంటుందని తెలిపారు.

◆ **పోటీ నుంచే సృజనాత్మకత వస్తుంది**

పటాన్‌చెరు టౌన్: పోటీతత్వం నుంచే సృజనాత్మకత వస్తుందని బీబీల గది(బీబీస్ రూమ్) రచయిత్రి నజియా అక్తర్ అన్నారు. రుద్రారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన నారీ కి కలమ్ సే(మహిళా రచయితల సంబరాలు)లో ఆమె పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ సంస్థానం అధికార మార్పిడిపై లోతైన పరిశోధన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె జవాబులిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

◆ **బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి**

న్యాల్‌కల్(జహీరాబాద్): గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ నాయకులు నటరాజ్ గౌడ్, దివాకర్, సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ముంగి ఆది లక్ష్మి ఆశ్రమ ఆవరణలో మండల అధ్యక్షుడు ఏక్‌నాథ్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నాయకులు జనార్దన్‌రెడ్డి, మల్లేష్, ప్రభాకర్‌చారీ, గోపాల్, ధన్‌రాజ్, ఈరన్న, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, సాయి పటేల్, అరుణ్‌గౌడ్, శివ, ప్రతాప్‌రెడ్డి, పాండు, భీమ్, ఓంకార్ పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సోమవారం నిర్వహించిన మండల సమావేశంలో కార్యకర్తలు, నాయకులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించాని సూచించారు. రవీందర్, లక్ష్మణ్‌రావు, కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

పటాన్‌చెరు టౌన్: నియోజకవర్గంలో పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో అధికార యంత్రాంగం విఫలమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు ఆరోపించారు. మండలంలోని ఇస్నాపూర్, రుద్రారం గ్రామాల్లో సోమవారం పంచాయతీల ఎదుట ధర్నాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా జీతాలు రాకపోవడంతో జీపీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ప్రతీ నెలా సబ్బులు, నూనెలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు.

◆ **ఉపాధ్యాయులను కేటాయించాలి**

ఝరాసంగం(జహీరాబాద్): పాఠశాలలో విద్యార్థులకు సరిపడా టీచర్లను కేటాయించాలని కొల్లూర్ గ్రామస్తులు అన్నారు. కొల్లూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు లేకపోవటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. 60 మంది విద్యార్థులకు 15 రోజులుగా ఒకే ఉపాధ్యాయుడు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి టీచర్లు కేటాయించాలని కోరారు.

◆ **ఘనంగా చిత్తారమ్మ జాతర**

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని సోలక్‌పల్లి గ్రామంలో చిత్తారమ్మ జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను జాతర నిర్వాహకుడు రాములు ఘనంగా సన్మానించారు.

◆ **చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 14న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఇన్‌చార్జ్ రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం భెల్ కాలనీలో కరపత్రం ఆవిష్కరించారు.